www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 149 | బుధవారం | 16 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

## ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగళం




3

### రేవంత్ సర్కార్‌పై
## షాకింగ్ కామెంట్స్



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో భూముల అమ్మకాల ద్వారా పరిపాలన చేయాలని చూస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మద్యం, భూములు అమ్మడం ద్వారా నిధులు రాబట్టి పరిపాలన చేయాలని రేవంత్ ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఇంట్లో ఉన్న చెట్టు కొట్టాలన్న జీహెచ్ఎంసీలో పర్మిషన్

2

### మన పోలీస్
## దేశంలోనే నెంబర్ 1




తొలిఅడుగు,న్యూఢిల్లీ : దేశంలోనే సమర్థవంతమైన పోలీస్ వ్యవస్థగా తెలంగాణ పోలీస్ విభాగం నిలిచింది. అదే సమయంలో సమర్థవంతమైన న్యాయవ్యవస్థలకు సంబంధించి దేశంలోనే రెండో స్థానం సాధించింది. ఈ రెండింటితోపాటు న్యాయ సహాయం, జైళ్ల నిర్వహణ కూడా కలిపి చూస్తే జాతీయ స్థాయిలో తెలంగాణ మూడో స్థానంలో నిలవడం గమనార్హం. పోలీస్ వ్యవస్థ సామర్థ్యం అంశంలో ఏపీ, కర్ణాటక రెండో, మూడో స్థానాల్లో నిలిచాయి. మొత్తంగా పోలీసు,

2

# జపాన్‌కు రేవంత్ బృందం

**రేపు, ఎల్లుండి టోక్యోలో పలు కంపెనీలతో భేటీ   23న ఉదయం తిరిగి రాష్ట్రానికి రాక**



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణకు విదేశీ కంపెనీల నుంచి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా పలు శాఖల అధికారులతో కలిసి ఆయన జపాన్ పర్యటనకు వెళ్లారు. బుధవారం నుంచి 22 వరకు ఈ బృందం జపాన్‌లో పర్యటించి, 23న ఉదయం రాష్ట్రానికి రానుంది. టోక్యో, మౌంట్ ఫుజీ, ఒసాకా, హిరోషిమాలో ముఖ్యమంత్రి బృందం పర్యటిస్తుంది. ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు, పలువురు ప్రతినిధులతో సమావేశ మవుతుంది. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, పారిశ్రామిక సాంకేతిక సహకారంపై జపాన్ కంపెనీలతో సీఎం బృందం చర్చలు జరుపుతుంది. పర్యటనలో భాగంగా ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో-2025లో తెలంగాణ పెవెలియన్‌ను ప్రారంభిస్తారు. జపాన్ వెళ్లేందుకు మంగళవారం సాయంత్రమే సీఎం బెంగళూరుకు వెళ్లారు. బుధవారం ఉదయానికి ఆయన జపాన్‌లోని నారిటా ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అనంతరం భారత రాయబారితో అతిథ్య

2

### ఈ నెల 25
## లోపే ఫలితాలు



తొలిఅడుగు, హైదరాబాద్ : ఏపీలో ఇంటర్ ఫలితాలు వెలువడటంతో తెలంగాణలో ఫలితాలు ఎప్పుడు వస్తాయో అంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. గత నెల

2

## టోల్ సిబ్బందిపై దాడి



తొలిఅడుగు, హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సమీపంలోని టోల్ సిబ్బందిపై దాడి జరిగింది. రాజేంద్రనగర్ ఎగ్జిట్-17 వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. టోల్ సిబ్బంది డబ్బులు అడిగినందుకు.. జూనియర్ అసిస్టెంట్

2




## తెలంగాణలో కొలువుల
# జాతరా..!

తొలిఅడుగు, హైదరాబాద్ : రాష్ట్రంలో కీలకమైన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తికావడంతో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ల జారీకి తెలంగాణ ప్రభుత్వం సమాయత్తమవుతోంది. టీజీపీఎస్సీ, గురుకుల, పోలీసు, వైద్య నియామక సంస్థల ద్వారా పోస్టులను భర్తీ చేయనుంది. ఈ నెలాఖరులోగా ఉద్యోగ ప్రకటనల జారీ ప్రక్రియను మొదలుపెట్టాలని సర్కారు యోచిస్తోంది. వివిధ విభాగాల్లో ఖాళీల గుర్తింపు ప్రక్రియ పూర్తిచేసి, నియామకాలకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయనుంది. దాదాపు 20 వేల పోస్టులకు నియామక ప్రకటనలు(రిక్రూట్?మెంట్ నోటిఫికేషన్?) వెలువడే అవకాశాలున్నట్లు ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.రాష్ట్రంలో ప్రభుత్వ కొలువుల భర్తీకి ఏటా క్యాలెండర్(జాబ్? క్యాలెండర్) ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

2

- నోటిఫికేషన్లకు తెలంగాణ సర్కారు సమాయత్తం
- 20 వేల పోస్టుల భర్తీకి అవకాశం
- నెలాఖరులోగా ప్రక్రియ ప్రారంభం
- త్వరలో ఖాళీల గుర్తింపు
- ఉద్యోగ ఖాళీలు గుర్తించనున్న ప్రభుత్వ యంత్రాంగం

**తెలంగాణలో నిరుద్యోగ యువత ఎదురు చూస్తున్న ఉద్యోగ ప్రక్రియలు మళ్లీ ప్రారంభం కానున్నాయి. గత ఏడాది నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని కేంద్రంగా చేసుకుని నిలిపివేసిన ప్రభుత్వ నోటిఫికేషన్లు ఇప్పుడు ఒకదాని వెంట ఒకటి వెలువడనున్నాయి.**



## బంగ్లాదేశ్‌కు వెళ్లిపోండి



తొలిఅడుగు, డెస్క్ : వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్‌ని ముర్షీదాబాద్ లో హింసాకాండ చోటుచేసుకోవడంపై ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "హిం సకు పాల్పడేవారికి మంచిమాటలు చెవికెక్కవు. లాఠీల భాషే వారికి అర్థమవుతుంది" అని

2

## భారీగా భద్రత



తొలిఅడుగు, న్యూఢిల్లీ : అయోధ్యలోని రామాలయానికి వచ్చిన బాంబు బెదిరింపు, దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ ఘటనతో ఆలయ ప్రాంగణంలో గందరగోళం నెలకొంది. భక్తులు, సందర్శకులు ఆందోళనలో పడిపోయారు. సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఈ విష యంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ బెదిరింపు తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తి రాముడి ఆలయ ట్రస్ట్‌కు పంపిన లేఖ ద్వారా వెలుగులోకి వచ్చింది. సోమవా రం రాత్రి, రామ జన్మభూమి ట్రస్ట్‌కు వచ్చిన ఈ

2

### మే 2న అమరావతికి
## ప్రధాని మోదీ



తొలిఅడుగు, అమరావతి : తెలుగు ప్రజలందరూ ఎప్పటినుంచో ఉత్కంఠగా ఎదురు చూసే సమయం రానే వచ్చింది. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2న ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి విచ్చేయనున్నారు. ఈ పర్యటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఓ కీలక మలుపుగా నిలవనుంది. ఎందుకంటే, చాలా కాలంగా ఎదురుచూస్తున్న

2

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక



# బంగ్లాదేశ్‌కు వెళ్లిపోండి

మొదటి పేజీ తరువాయి

ప్రేమించే వారు అక్కడికే వెళ్లిపోవచ్చని అన్నారు. హర్దోయ్‌లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను యోగి ఆదిత్యనాథ్ మంగళవారంనాడు ప్రారంభించారు.

బంగ్లాదేశ్‌లో అంశాంతి నెలకొనడంపై యోగి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. వారం రోజులుగా ముర్షీదాబాద్ తగులబడుతోందని, అయినప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వంతో సహా ప్రతి ఒక్కరూ మౌనంగా చూస్తుండి పోతున్నారని అన్నారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న దాడులకు బెంగాల్ వంతపాడుతోందని, పశ్చిమబెంగాల్ సీఎం చేష్టలుడిగి చూస్తుండిపోతున్నారని, హింసకు పాల్పడుతున్న వారిని శాంతి దూతలుగా ముద్ర వేస్తున్నారని విమర్శించారు. బెంగాల్‌లో హిందువుల రక్షణకు కేంద్ర బలగాలను మోహరించాలంటూ ఆదేశించిన బెంగాల్ న్యాయవ్యవస్థకు యోగి ఆదిత్యనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర బలగాలు ప్రజల భద్రతకు రంగంలోకి దిగారని చెప్పారు. బెంగాల్ హింసాకాండపై ప్రధాన రాజకయ పార్టీలు ఎందుకు మౌనంగా ఉంటున్నాయని ప్రశ్నించారు. "అక్కడ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో అందరికీ తెలుసు. అయినప్పటికీ ప్రతి ఒక్కరు సైలెంట్‌గా ఉండిపోతున్నారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. టీఎంసీ సైలెంట్ అయిపోయింది. పైగా బంగ్లాదేశ్‌లో జరిగిన ఘటనలను సపోర్ట్‌గా మాట్లాడుతుండటం సిగ్గుచేటు" అని యోగి ఆదిత్యనాథ్ విమర్శించారు. బెంగాల్‌లో ఇంత హింస జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక అధికారులు ఏమాత్రం పట్టించుకోక పోవడం గర్హనీయమని అన్నారు.

# మే 2న అమరావతికి ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

అమరావతి పునఃనిర్మాణ పనులకు మోదీ స్వయంగా శంకుస్థాపన చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రధాని మోదీ పర్యటన నిర్ధారణ కాగానే ముఖ్యమంత్రి కార్యాలయం అలర్ట్ అయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పర్యటనపై మంత్రివర్గ సమావేశంలో ప్రత్యేకంగా చర్చించి, ప్రధాని పర్యటన విజయవంతంగా చేసేందుకు భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రులను అధికారులను ఆదేశించారు. ప్రధాని సభను అమరావతి సచివాలయం వెనుక భాగంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అక్కడే భారీ స్థాయిలో వేదిక నిర్మాణం జరుగుతుంది. కనీసం లక్ష మంది ప్రజలు పాల్గొనే ఈ సభకు ప్రత్యేకంగా బస్సులు, పార్కింగ్ సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. మోదీ వేదికపై నుంచే అమరావతితో పాటు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు సమాచారం. ఇది కేవలం ఒక అధికారిక పర్యటన మాత్రమే కాదు.. దీంతో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రాజధాని నిర్మాణం మరోసారి జోరు అందుకుంటోంది. ఈ కార్యక్రమం రాష్ట్ర రాజకీయాలనే కాక, ప్రజల మనసుల్లో అభివృద్ధి పట్ల నూతన ఆశలు నింపనుంది. మే 2న మోదీ పర్యటనతో అమరావతి మహోగ్ర తేజంతో వెలిగిపోతుందన్న భావం అందరిలో నెలకొంది.



# తెలంగాణలో కొలువుల జాతర!

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు 2024-25 ఏడాదికి ఉద్యోగ క్యాలెండర్?ను జారీ చేసింది. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు కొత్త నోటిఫికేషన్లు జారీ చేయబోమని సర్కారు స్పష్టం చేసింది. దీంతో గత ఏడాది సెప్టెంబరు నుంచి వెలువడాల్సిన ఉద్యోగ నియామక ప్రకటనలు నిలిచిపోయాయి. దీంతో జాబ్ క్యాలెండర్ ప్రక్రియ తాత్కాలికంగా ఆగిపోయింది. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ నెల 14 నుంచి వర్గీకరణ అమల్లోకి వచ్చింది. వర్గీకరణ పూర్తికావడంతో ప్రభుత్వం ఖాళీల గుర్తింపు ప్రక్రియను మొదలుపెట్టనుంది. రెండు, మూడు రోజుల్లో పలు విభాగాల అధికారులు సమావేశమై ఉద్యోగ ఖాళీలు గుర్తించనున్నారు.కనీసం 20 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలన్న లక్ష్యంతో సర్కారు ఉంది. ఆర్టీసీ, వైద్య విభాగాల పరిధిలోనే దాదాపు 10 వేల వరకు పోస్టులు ఉంటాయని అంచనా వేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్టులు కలిపి దాదాపు ఐదు వేల ఖాళీలు ఉన్నాయి. ఇంజినీరింగ్ విభాగాల్లోనూ 2-3 వేల వరకు ఖాళీలు ఉన్నట్లుగా సమాచారం. కొన్ని పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు కమిషన్‌కు చేరినట్లుగా తెలిసింది. మరో గ్రూప్-1 నోటిఫికేషన్ జారీకి పోస్టులను ప్రభుత్వం గుర్తిస్తోంది. గురుకుల, ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు భారీగా ఉన్నాయి. గత గురుకుల నియామక ప్రక్రియలో దాదాపు రెండు వేల వేల పోస్టులు బ్యాక్‌లాగ్‌గా మారాయి. గ్రూప్-4 స్థాయి ఉద్యోగాలతో పాటు పోలీసు విభాగంలోనూ భారీగా ఖాళీలున్నట్లుగా ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# భారీగా భద్రత

మొదటి పేజీ తరువాయి

ఆలయ భద్రతను పెంచాలని సూచించింది. ఈ మెయిల్ వచ్చిన వెంటనే, ఆలయ అధికారులు అత్యవసరంగా భద్రతా చర్యలను తీసుకోవాలని నిర్ణయించారు. ఈ బెదిరింపుల నేపథ్యంలో అయోధ్యలో భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేశారు. సీఆర్పీఎఫ్, ఎటీఎస్, స్థానిక పోలీసులు సంయుక్తంగా భద్రతా చర్యలను అమలు చేస్తున్నారు. డ్రోన్ జామర్ వ్యవస్థలు, సీసీటీవీ కెమెరాలు, ఇతర ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఈ సమయంలో అయోధ్యతో పాటు, బారాబంకి, ఇతర పొరుగు జిల్లాలను కూడా హై అలర్ట్‌లో ఉంచారు. ఈ ఘటనపై స్పందించిన సైబర్ సెల్ ఈ బెదిరింపును తీవ్రంగా తీసుకుంటున్నామని, దర్యాప్తు కొనసాగుతోందన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆలయ భద్రతను పెంచడం, భక్తుల భద్రతను కాపాడడం కోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు వెల్లడించారు.

# రేవంత్ సర్కార్‌పై షాకింగ్ కామెంట్స్

మొదటి పేజీ తరువాయి

తీసుకోవాలని.. అలాంటి హెచ్‌సీయూలో చెట్లను ఎలా కొట్టారని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం కన్జర్వేషన్ యాక్ట్‌ను ఉల్లంగించిందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏ రాష్ట్రంలోనూ భూములు అమ్మలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక త్వరలో ఉంటుందని.. ఈ విషయంలో మీడియాకు ఎక్కువ ఆత్మృత ఉందన్నారు. తమకు , తమ పార్టీ కార్యక్రమాలు అన్ని సమగ్రంగానే జరుగుతున్నాయని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఏఐడీఎంకేతో గతంలో బీజేపీకి పొత్తు ఉండేదని.. ఇప్పుడు దాని పునరుద్ధరణ జరిగిందని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. అన్నామలైకి జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవకాశం ఇస్తారని అన్నారు. నియోజకవర్గ పునర్విభజనపై మోదీ ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. బీజేపీకి సౌత్‌లో బలపడాలని ఉంటుంది కదా అని అన్నారు. తాము ఎందుకు సౌత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటామని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ రంగాల సంస్థలను తాము బలోపేతం చేస్తున్నామని అన్నారు. బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ , బ్యాంకింగ్ రంగాలను లాభాల్లోకి తీసుకువచ్చామని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం కూలిపోతే తమకు ఇప్పటికిప్పుడు ఏం వస్తోందని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇస్తారని చెప్పారు. గుజరాత్ వ్యాపారులకు ఏం పనిలేదా... వారు ఎందుకు రేవంత్ ప్రభుత్వాన్ని కులుస్తారని ప్రశ్నించారు. బీసీల రిజర్వేషన్ పెంచాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తే బీజేపీ ఏ నిర్ణయం తీసుకోదని అన్నారు. బీజేపీ స్వతంత్ర ఆలోచనా చేస్తుందని.. తాము ఎప్పుడు నిర్ణయం తీసుకోవాలో అప్పుడు తీసుకుంటామని స్పష్టం చేశారు. వక్ఫ్‌చట్టన్ని వ్యతిరేకిస్తున్నారంటే భూ బకాసురులకు వత్తాసు పలకడమేనని కిషన్‌రెడ్డి చెప్పారు.

# టోల్ సిబ్బందిపై దాడి



హుస్సేన్ సిద్ధికి, అతని కుటుంబ సభ్యులు వారిపై దాడికి పాల్పడ్డారు. తన కారుకు టోల్ మినహాయింపు ఇవ్వాలని హుస్సేన్ సిద్ధికి టోల్ సిబ్బందిని కోరాడు. అయితే ఆ కారుకు టోల్ మినహాయింపు లేకపోవడంతో డబ్బులు చెల్లించాలని టోల్ సిబ్బంది తెలిపారు. దీంతో హుస్సేన్ సిద్ధి ఒక్కసారిగా కోపంతో ఊగిపోయాడు. వాహనం ఆపినందుకు టోల్ సిబ్బందిపై ఆగ్రహంతో దాడి చేశాడు. గొడవను అడ్డుకోబోయిన ఇతర టోల్ సిబ్బందిపై సైతం దాడికి పాల్పడ్డారు. ఈ దాడిపై హుస్సేన్ సిద్ధికితో పాటూ అతని కుటుంబ సభ్యులపైనా పోలీసులకు ఫిర్యాదు చేశారు. హుస్సేన్ సిద్ధికి.. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నట్లు తెలిసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జపాన్‌కు రేవంత్ బృందం

మొదటి పేజీ తరువాయి

భేటీలో పాల్గొంటారు. ఏప్రిల్ 17: టోక్యోలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ, జెట్రో, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్, వివిధ సంస్థలతో నిర్వహించే సమావేశాల్లో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం తోషిబా ఫ్యాక్టరీని సందర్శిస్తారు. ఏప్రిల్ 18: టోక్యోలో ఉన్న గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనంతరం టోక్యో గవర్నర్‌తో మర్యాదపూర్వక సమావేశమవుతారు. ఆ తర్వాత ఇండియన్ ఎంబసీ ఆధ్వర్యంలో పరిశ్రమల ప్రతినిధులతో భేటీ అవుతారు. అనంతరం టయోటా, తోషిబా, ఐసిన్, ఎన్టీటీ తదితర కంపెనీల సీఈవోలతో వేర్వేరుగా సమావేశమవుతారు. జపాన్ ఓవర్సీస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రతినిధులతో సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సుమిదా రివర్ ఫ్రంట్‌ను సందర్శిస్తారు.



# ఈ నెల 25 లోపే ఫలితాలు

25న తెలంగాణ ఇంటర పరీక్షలు పూర్తయ్యాయి. నెల రోజుల లోపే ఫలితాలు ఇవ్వాలని ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈ నెల 25 లోపే ఫలితాలను వెల్లడించేందుకు సన్నాహకాలు చేస్తోంది ఇంటర్ బోర్డు. ఇంటర్ ఫలితాల ప్రకటనపై ఇంటర్ బోర్డు సెక్రటరీ ఐఏఎస్ కృష్ణ ఆదిత్య టీవీ9తో మాట్లాడుతూ.. ఏప్రిల్ చివరి వారంలో విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే స్పాట్ వాల్యూయేషన్ తో పాటు ర్యాండమ్ రీ వాల్యూయేషన్ ప్రక్రియ పూర్తైంది. చివరి ప్రాసెస్ లో భాగంగా వెరిఫికేషన్ కోసం సీజీజీకి పంపించినట్లు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు, ఈ నెల 20 నాటికి ఫలితాలు వెల్లడించేందుకు అంతా రెడీగా ఉంటుందని. 20 తర్వాత సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్ మెంట్ ఆధారంగా ఫలితాలు వెల్లడిస్తామని చెప్పారు.

# మన పోలీస్ దేశంలోనే నెంబర్ 1

మొదటి పేజీ తరువాయి

న్యాయవ్యవస్థలు దక్షిణాది రాష్ట్రాల్లోనే మెరుగ్గా ఉన్నాయని వెల్లడైంది. కర్ణాటక అగ్రస్థానంలో నిలవగా తర్వాతి స్థానాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, తమిళనాడు ఉన్నాయి. 'ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025' నివేదిక ఈ వివరాలను వెల్లడించింది. పోలీసు, న్యాయవ్యవస్థ, న్యాయ సహాయం, జైళ్ల నిర్వహణ అనే నాలుగు అంశాల పరంగా దేశంలోని 18 పెద్ద, మధ్యస్థాయి రాష్ట్రాల పరిస్థితిని అధ్యయనం చేసి ఈ నివేదికను రూపొందించారు. మొత్తం 10 పాయింట్లకుగాను 6.78 స్కోరుతో కర్ణాటక టాప్‌లో నిలవగా, 3.63 స్కోరుతో పశ్చిమ బెంగాల్ అట్టడుగున నిలిచింది. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జార?ండ్, రాజస్థాన్ రాష్ట్రాలు బెంగాల్ కంటే కాస్త ముందు నిలిచాయి. గతేడాది 11వ స్థానంలో నిలిచిన తెలంగాణ ఈసారి మూడోస్థానానికి.. ఐదో స్థానంలో ఉన్న ఏపీ రెండో స్థానానికి చేరుకోవటం విశేషం.



హైదరాబాద్
తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో

# ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగళం

తొలిఅడుగు, శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15: ఓ అవినీతి తిమింగలం ఏసీబీ అధికారులకు మంగళవారం పట్టుబడింది. ఈసారి జీహెచ్ఎంసీ అర్బన్ బయోడైవర్సిటి డిప్యూటీ డైరెక్టర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. ఓ బాధితుడి ఫిర్యాదు మేరకు మంగళవారం మధ్యాహ్నం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు చేపట్టింది. జోనల్ కార్యాలయంలోని అర్బన్ బయోడైవర్సిటి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ గదిలో రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. అర్బన్ బయోడైవర్సిటి డిప్యూటీ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ గత కొంతకాలంగా చంద్రయాణ గుట్ట సర్కిల్ లో అర్బన్ బయోడైవర్సిటి విభాగంకు ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్నారు. చంద్రయాణ గుట్ట సర్కిల్ పనికి సంబంధించి 40లక్షల బిల్లు రిలీజ్ కోసం ఓ కాంట్రాక్టర్ వద్ద రూ. 2లక్షల 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. ఇప్పటికే 3 సార్లుగా 50,50 వేలు చెప్పున్న పలు ప్రాంతాల్లో తీసుకున్నాడు శ్రీనివాస్, కాగా సదరు బాధితుడిని మిగిలిన 70వేలు డబ్బులు తీసుకుని శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయానికి రావాలని సూచించాడు. దీంతో కాంట్రాక్టర్ అర్బన్ బయోడైవర్సిటి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపిన విధంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలోని శ్రీనివాస్ వద్దకు వచ్చాడు. అతని వద్ద నుండి డబ్బులు తీసుకుంటూ శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో శ్రీనివాస్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిబి అధికారి డీఎస్పీ శ్రీధర్ తెలిపారు.







**పరారీలో ఇతర విభాగాల అధికారులు:**

శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలోని అర్బన్ బయోడైవర్సిటీ విభాగం అధికారి పై ఏసీబీ రైట్స్ జరగడంతో, నిందితుడి నుంచి స్టేట్మెంట్ తీసుకున్న అనంతరం ఏసిబి డీఎస్పీ శ్రీధర్ జెడ్సి, డీసీ మరియు ఏసిపి లను విచారణ కొరకు ఏసిబి సిబ్బందిని పంపగా వాళ్లకు కాలి కుర్చీలు దర్శనమిచ్చాయి. దాంతో ఏసిబి అధికారులు ఫోన్ చేయగా కొంతమంది అధికారులు ఫీల్డ్ వర్క్ లో ఉన్నామని బదులిచారు.

ఇక జోనల్ కార్యాలయంలోని మిగతా విభాగాలు కాలి అయ్యాయి. కేవలం కింద స్థాయి అధికారులు మాత్రమే ఉండటంతో పనుల పైన విచ్చేసిన ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఏదో ఒక అధికారిపై ఏసీబీ దాడులు జరిగితే మిగతా అందరూ విధులనుండి తప్పించుకుని వెళ్లడంపై సర్వత్ర విమర్శలు ఎదురవుతున్నాయి. ఏసీబీ దాడులకు భయపడే అధికారులు పారిపోయారంటూ పుకార్లు సర్కిల్ లో చక్కర్లు కొడుతున్నాయి.



- ఏసిబి డీఎస్పీ శ్రీధర్

# అన్ని దానాల కన్నా నీళ్ల దానం మిన్న.

**- ఆయేషా ప్రింటర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.**

తొలి అడుగు,నిజామాబాద్ ఏప్రిల్ 15 : రెంజల్ మండలం సాటాపూర్ గ్రామంలో మంగళవారం అయేషా ప్రింటర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రంను స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి మహబూబ్ అలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ను ఏర్పాటు చేసి ప్రజలకు, దాహంను తీర్చే ఆలోచన చేసిన అయేషా ప్రింటర్స్ ను అభినందించారు. ఈ చలివేంద్రంను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయేషా ప్రింటర్స్ సంస్థ ప్రతినిధి సద్దాం, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,ప్రవీణ్ గౌడ్, సాయి కృష్ణ గౌడ్,శంషాద్దిన్ వినోద్, ఫిరోజ్, మంగుత్,గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# పెళ్లి రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం

తొలిఅడుగు, జనగామ ఏప్రిల్ 15: ఈరోజు శ్రీ శ్రీమతి జైన సంధ్యారాణి రమేష్ గార్ల పెళ్లిరోజు సందర్భంగా స్థానిక జనగామ రైల్వే స్టేషన్ వద్ద నిరాశ్రయులకు అనాధలకు ఒక పూట ఆకలి తీర్చి

ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈ రోజు పెళ్లి రోజు జరుపుకుంటున్న శ్రీ శ్రీమతి జైనా సంధ్యారాణి రమేష్ అమ్మ ఫౌండేషన్ టీం శుభాకాంక్షలు తెలియజేశారు నిరంతరం సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములై కరోనా కష్టకాలంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు మాత శిశు కేంద్రంలో ఒక సంవత్సరం పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారని ఇలాంటి పెండ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రజలు యువత అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భాగస్వాములు కావాలని భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా మీ మీ గ్రామాలలో పట్టణాలలో ఇప్పుడున్న యువత పెళ్లిరోజు పుట్టినరోజు సందర్భంగా సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో పిల్లలు జైన శృతి ,నందన్ మరియు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ హరిచంద్రగుప్త, లగిశెట్టి వీరలింగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి , అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు బింగి నరసింహులు కొత్తపల్లి సుధాకర్ కొత్తపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు యాకూబ్ ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 15 : జనగామ మండల బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు యాకుబ్ గారి తండ్రి ఇటీవలే మరణించగా ఈరోజు జనగామ శాసనసభ్యులు గౌరవనీయులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గానుపాడ్ కు చేరుకొని యాకుబ్ ని వారి కుటుంబ సభ్యుల్ని పరమర్శించి వారిని ఓదార్చారు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటదని వారికి ధైర్యం చెప్పారు వారితోపాటు పలువురు బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



# ఎల్లుపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తొలి అడుగు, టేక్మాల్ 15: టేక్మాల్ మండలం ఎల్లుపేట గ్రామం లో వరి కొనుగోలు కేంద్రాన్ని టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని తెలిపారు. %ూ% గ్రేడ్ ధాన్యనికి రూ. 2320. %దీ% గ్రేడ్ ధాన్యనికి రూ. 2300 మరియు సన్న వరి ధాన్యం కు రూ. 500 బోనస్ ప్రభుత్వం చెల్లెస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శకుంతల, సీసీ జనబాయి,సీసీ శ్రీనివాస్ రెడ్డి, సి ఎ సంజీవ రెడ్డి ,ఎ ఇ ఓ మీనాకుమారి, మండల నాయకులు సత్యనారాయణ ,భక్తుల కిషోర్ , ఆకుల పల్లి పాపయ్య మరియు గ్రామ నాయకులు అశోక్ రెడ్డి ,నరసింహ రెడ్డి, లక్మ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సురేందర్ రెడ్డి, మాజి సర్పంచ్ బి. సాయిలు,లోహిత్ రెడ్డి, జనార్ధన్,ప్రభాకర్ ,కుమ్మరి లక్షమయ్య,మరియు రైతులు పాల్గొన్నారు.



# జనగామ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహా దాత కు చిరు సన్మానం



తొలిఅడుగు,జనగామ, ఏప్రిల్ 15: జనగామ పట్టణంలోని 14వ వార్డులోని అంబేద్కర్ నగర్ లో జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ చైర్మన్ దుసరి ధనలక్ష్మి శ్రీకాంత్ అంబేద్కర్ విగ్రహాన్ని సొంతంగా డొనేట్ చేసినందుకు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా జనగామ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ మెంబెర్స్ అందరూ కలిసి స్థానిక జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తో చిరు సన్మానం చేయించడం జరిగింది. అలాగే ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షురాలుగా నన్ను దూసరి ధనలక్ష్మిగా నియమించినందుకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జనగామ కలెక్టర్ కి సన్మానం చేయడం జరిగింది..అలాగే జనగామ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం జరిగింది..అలాగే జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అరటిపండ్లు మరియు గుడ్లు పంపిణీ చేయడం జరిగింది.. హంసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మజ్జిక పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మజ్జిక పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..ముఖ్య అతిథిగా పాల్గొనమని కోరిన సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ,అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి రక్తదానంలో పాల్గొని రక్తదానం చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ,అంబేద్కర్ నగర్ లోని 14 వ వార్డులో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా సత్కరించిన వార్డు మెంబర్స్ మరియు ఉత్సవ కమిటీ మెంబర్స్ మరియు పిలవగానే విచ్చేసినటువంటి సోదరి మరియు సోదరీమణులందరికీ జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ తరుపున ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# గులాబీ దండు కదం తొక్కాలి కాంగ్రెసోళ్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలి





- ఎంపీ వద్దిరాజు

తొలిఅడుగు,మణుగూరు ఏప్రిల్, 15: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, వరంగల్ లో జరిగే సభకు ఇల్లెందు నియోజకవర్గం నుంచి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. ఈ సభకు హాజరయ్యే పార్టీ శ్రేణులను చూసి కాంగ్రెసోళ్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తాలని అన్నారు. మాజీ శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియా నాయక్ అధ్యక్షతన మంగళవారం ఇల్లెందు నియోజకవర్గ పార్టీ విస్తృత సమావేశం జరిగింది. ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వరంగల్ లో పది లక్షల మందితో జరిగే సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం మాట్లాడుతరోనని తెలంగాణ ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఏడాదిన్నరకే ప్రజలు విసిగి పోయారని అన్నారు. ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయలేక చేతులెత్తేశారని విమర్శించారు. కేసీఆర్ ను దూరం చేసుకుని తప్పు చేశామని ప్రజలంతా పశ్చాత్తాప పడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేద్దామని భ్రమ పడుతున్న ముఖ్యమంత్రి తాను కూర్చున్న కుర్చీ కూడా కేసీఆర్ పెట్టిన బిక్షే అని గుర్తించాలని అన్నారు. కేసీఆర్ పోరాటం చేయకపోతే ఇవాళ రాష్ట్రమే వచ్చేది కాదని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు మాట్లాడుతూ వరంగల్ సభ విజయవంతానికి దిశా నిర్దేశం చేశారు. బహిరంగ సభకు హాజరయ్యే ముందు పార్టీ కార్యకర్తలంతా తమ తమ గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించుకుని బయలుదేరాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్, మహబూబాబాద్ జెడ్పీ మాజీ చైర్మన్ ఆంగోత్ బిందు, డిసీసీబీ మాజీ డైరెక్టర్ లక్కినేని సురేందర్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్ నాయక్, వివిధ మండలాల పార్టీ బాధ్యులు శీలం రమేష్, బొమ్మెర ప్రసాద్, తాతా గణేష్, లక్ష్మణ్ నాయక్, పరుచూరి వెంకటేశ్వరరావు, టీబీజీకేఎస్ నాయకులు రంగనాథ్, జాఫర్ హుస్సేన్, జెకే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ సెల్ మండల ప్రధానకార్యదర్శిగా మహమ్మద్ సలీమ్

- నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షులు మాజర్ మాలిక్



తొలి అడుగు చిన్నకోడూరు ఏప్రిల్ 15: చిన్నకోడూరు మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ సలీమ్ నియమితులయ్యారు ఈ సందర్భంగా మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మజార్ మాలిక్ కాంగ్రెస్ చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ సమక్షంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ మరియు మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ గారికి, ధన్యవాదములు తెలియజేసారు ఈ కార్యక్రమం లో %ంఎ% సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్ యూత్ కాంగ్రెస్ మాజి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్,%ంఎ% సెల్ మండల మాజీ అధ్యక్షులు నముండ్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు

## దిగి వచ్చిన పసిడి ధర..

తొలిఅడుగు, : భారతీయులు పసిడి ప్రియులు. పెళ్ళిళ్ళు, శుభకార్యాలు వంటి ప్రత్యేక రోజుల్లోనే కాదు ఏ చిన్న సందర్భం వచ్చినా సరే ముందుగా గుర్తుకొచ్చేది బంగారమే. డబ్బులు ఎప్పుడు చేతిలో ఉన్నా బంగారం కొనాలని కోరుకుంటారు. అంతగా పసిడి మన జీవితాలతో ముడిపడిపోయింది. బంగారం నగలు కొనుగోలుకు మాత్రమే కాదు పసిడిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పసిడికి వెండి భారీ డిమాండ్ నెలకొంది. దీంతో బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని కోరుకుంటారు. బంగారం ధరలు రోజురోజుకీ మారుతున్నాయి. దీంతో పసిడి కొనుగోలుదారుల మనసులో గందరగోళం నెలకొంటుంది. బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు అంతర్జాతీయ మార్కెట్ కు అనుగుణంగా ఉంటాయి. మన దేశంలో బంగారం, వెండి ధరలు కూడా ప్రపంచంలో ఉన్న బంగారం ధరలపై మాత్రమే కాదు ద్రవ్యోల్బణం, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, వడ్డీ రేట్లలో ఆధారపడి ఉంటాయి. హైదరాబాద్ లో పసిడి ధర సోమవారం వలెనే మంగళ వారం కూడా కొంత మేర దిగి వచ్చింది. ఈ రోజు 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 87,540 ఉండగా.. 24 క్యారెట్ల10 గ్రాముల బంగారం ధర రూ. 95,500లుగా కొనసాగుతోంది. ఇవే ధరలు తెలుగురాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, పొద్దుటూరులలో కొనసాగుతున్నాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో కూడా బంగారం ధర మంగళవారం కొంత మేర దిగి వచ్చాయి. ఈ నేపథ్యంలో నేటి ధరలు ఎలా ఉన్నాయంటే దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 87,690గా ఉంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 95,650లుగా ఉంది.

## ఇసుక మాఫియా ఇష్టారాజ్యం, మమ్మల్ని ఆపేది ఎవరు..?







తొలిఅడుగు,మణుగూరు ఏప్రిల్ 15: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో పగిడేరు, సాంబాయిగూడెం పేరంటాల చెరువులో ప్రాంతాలలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు.

అక్రమంగా గ్రావెల్ దందా పట్టించుకునే నాథుడేవరు?

మణుగూరు భద్రాద్రికొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో సాంబాయిగూడెం పేరంటల చెరువు ప్రాంతం లో కొంతమంది అక్రమార్కులకు బెదురులేదు దెబ్బకు తిరుగులేదు అన్న చందంగా అక్రమంగా గ్రావెల్ తొలకాలు చేస్తున్నారని జాతీయ ఆదివాసి సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఇర్ప రవికుమార్ దొర పత్రిక ప్రకటన లో పేర్కొన్నారు. సాంబాయిగూడెం పేరంటాల చెరువు లో అక్రమార్కులు పట్టపగలు అందరూ చూస్తుండగానే గ్రావెల్ తోడేస్తున్నారని చుట్టుపక్కల స్థానికులు వాపోతున్నారు. అధికారులు అనుమతులతో పని లేదనే విధంగా అక్రమార్కులు వ్యవహరిస్తున్నారని మండల ప్రజల ఆరోపిస్తున్నారు. అక్రమార్కులు అక్రమంగా గ్రావెల్ ను అందిన కాడికి దోచుకుంటూ లక్షల రూపాయలు సంపాదిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని పలువురు తెలుపుతున్నారు. అటవీశాఖ రెవిన్యూ శాఖ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.గ్రావెల్ దందా పెద్ద ఎత్తున జరుగుతున్న ఫారెస్ట్ అధికారులు,రెవిన్యూ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడటం లేదని మండల ప్రజలు మాట్లాడుతున్నారు. ఒక సామాన్యుడు ఒక ట్రాక్టర్ గ్రావెల్ కానీ రాయి కానీచెరువు నుంచి ఇంటికి తీసుకువస్తే అతి ఉత్సాహం ప్రదర్శించే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదు. అధికారులకు ఎవరికి కొమ్ముకాస్తున్నారు. అధికారులు అక్రమార్కులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి అధికారులు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని గండి కొడుతున్నారని వాపోతున్నారు. ప్రభుత్వ సంపదను అక్రమార్కులు కొల్లగొడుతున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అక్రమ గ్రావెల్ దందా పై జిల్లా కలెక్టర్ గారిని కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు జాతీయ ఆదివాసీ సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్ప రవికుమార్ దొర తెలిపారు. జిల్లా అధికారులు అక్రమ గ్రావెల్ తోలకాలు చేస్తున్నవారి పై పీడీ యాక్ట్ కేసులు నమోదు చెయ్యాలని ఇర్ప రవికుమార్ దొర డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ పార్టీకి... రజతోత్సవ సభ ప్రతిష్టాత్మకం



- ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మంది తరలింపు - ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి

తొలిఅడుగు మెదక్ ఏప్రిల్ 15: బిఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల రజతోత్సవ ప్రస్థానంలో వరంగల్ సభ అత్యంత ప్రతిష్టాత్మకమని శాసనమండలి సభ్యులు డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు. వర్గల్, గజ్వేల్ లలో మంగళవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గులాబీ పార్టీ అధినేత కెసిఆర్ సారథ్యంలో స్వరాష్ట్రాన్ని సాధించి సగౌరవంగా బిఆర్ఎస్ జండా రెపరెపలాడుతుండగా, ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మందికి తగ్గకుండా రజతోత్సవ సభకు తరలి రావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా తెలంగాణ ప్రజల కోట్లాది గొంతుకలను ఏకం చేసి సమైక్యపాలకుల కుట్రలు, కుతంత్రాలను తిప్పికొడుతూ ప్రత్యేక రాష్ట్ర కల సాకారం చేసిన కెసిఆర్ చరితను ఎవరూ కాదనలేని సత్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతోపాటు పదేళ్లపాటు స్వర్ణ యుగాన్ని తలపించేలా పాలన చేసిన ఆయన పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వందలాది పథకాలకు రూపకల్పన చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచినట్లు తెలిపారు. అలాంటి నేతకు బాసటగా నిలుస్తూ పార్టీ శ్రేణులు పూర్వవైభవాన్ని తెచ్చే బాధ్యతను భుజాన వేసుకోవాలని చెప్పారు. అయితే రాష్ట్రంలో గజ్వేల్ నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యత ఉండగా, కెసిఆర్ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేసే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యకర్తలకు ప్రతిక్షణం తాము అందుబాటులో ఉంటామని, త్వరలోనే కెసిఆర్ ను గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తలు కలిసి ముచ్చటించే విధంగా ఏర్పాటు చేస్తామని అన్నారు. అన్ని రంగాల్లో గజ్వేల్ ప్రాంతాన్ని తీర్చిదిద్దిన ఆయనకు ఉండపడి ఉండాలని, పార్టీ కార్యకర్తలే బ్రాండ్ అంబాసిడర్లని పేర్కొన్నారు. రైల్వే లైన్ ఏర్పాటు, వివిధ పరిశోధన, యూనివర్సిటీల స్థాపన, జిల్లా ఆసుపత్రి, ఎడ్యుకేషన్ హబ్, మహతి ఆడిటోరియం, సమీకృత భవన సముదాయం, వెజ్ నాన్ వెజ్ మార్కెట్ వంటి అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలుస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, వైస్ చైర్మన్ జకియోద్దీన్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పూడె%శీ% కృష్ణారెడ్డి, నాచగిరి ట్రస్ట్ బోర్డ్ మాజీ అధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

తెలంగాణకు తలమానికం

ధర్మపురి నాటక సంస్థ

తెలంగాణలోనే మొదటిదిగా, తెలంగాణకే తలమానికంగా, ధర్మపురి పుణ్య క్షేత్రంలోని శ్రీ లక్ష్మనరసింహ నాట్య మండలి దాదాపు తొంభై సంవత్సరాలకు పైగా, కళామత ల్లికి ఎనలేని సేవలందిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. సనాతన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు నిలయమైన ఈ క్షేత్రంలో, 1936లో ప్రారంభమైన నాటక సంస్థ 3 తరాల నటులతో పలు పౌరాణిక సాంఘిక చారిత్రక నాటకాలు – నాటికలు ప్రదర్శిస్తూ రాష్ట్రంలోని పలు ప్రాంతాలు ప్రజాభిమానాన్ని చూరగొన్నది. గోదావరి తీరస్థ ప్రాచీన తీర్థము, పుణ్య క్షేత్రము అయిన ధర్మపురి పట్టణం, వేల సంవత్సరాల నుండి ఉజ్వల సాంస్కృతిక, వైదిక, నాగరికత, కలిగివున్న క్షేత్రంగా... ఆర్ష విద్యతో పాటు, సంగీతాది లలిత కళలకు నిలయంగా వాసికెక్కింది. తెలంగాణ ప్రాంతంలో సాంస్కృతిక చైతన్యం అంతగా లేక, స్తబ్దంగా ఉన్న రోజుల్లో, స్థానికుల సహకారంతో స్థాపించబడిన నాటక సంస్థ, తెలంగాణ లోనే మొదటిదిగా నిలువ కలిగింది. ఇది ప్రారంభం అయ్యే నాటికి తెలుగు భాషకు విలువలేని "ఉర్దూ రాజభాష"గా గల నిజాం రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు... భారతీయ సంస్కృతికి వైద్యులకు కళలకు విలువ ఇవ్వని కేంద్ర ఆంగ్ల ప్రభుత్వం మరోవైపు, అననుకూల వాతావరణం ఉండేది. అయినా స్థానికుల అభిమానం, ధనం, సేవాభావం, ఈ సంస్థకు ఊపిరి పోసాయి. కీర్తిశేషులు కాసర్ల వెంకట రాజయ్య శిక్షణలో, దర్శకత్వంలో, తొలి తరం నటులు "సతీ సావిత్రి" నాటక ప్రదర్శనతో ప్రారంభించి, అనంతర కాలంలో వెను తిరిగి చూడకుండా, సుమారు పాతిక పౌరాణిక నాటకాలు... ద్రౌపతి వస్త్రాపహరణం, భక్త ప్రహ్లాద, శ్రీకృష్ణ తులాభారం, లవకుశ, భక్త రామదాసు, సతీ సక్కుబాయి, సతీ తులసి, శ్రీకృష్ణ రాయబారం, పాండవోద్యోగం వంటి అనేక నాటకాలు ప్రదర్శించారు. ఆరోజుల్లో ఈ నటులు ప్రదర్శించని పౌరాణిక నాటకమే లేదంటే అతిశయోక్తి లేదేమో. కాకెరి లక్ష్మీ కాంత శాస్త్రి, రొట్టె చంద్రశేఖరశాస్త్రి, సంగనభట్ల మాణిక్య శాస్త్రి, తెలంగాణ త్యాగయ్య చాచం కృష్ణయ్య, జగన్నగారి విశ్వనాథశాస్త్రి లాంటి ఉద్దండులు, వారి సరసన దెమ్మ బాలకృష్ణయ్య స్త్రీ పాత్ర ధారిగా తొలి తరం నటులు బహు ప్రశంసా పాత్రులు అయినారు. నాటక సంస్థ రథసారథులలో ఒకరైన కే. వీ. కేశవులు ( రాష్ట్ర మాజీ మంత్రి), 1946లో మంచిర్యాలలో ఆంధ్ర సారస్వత పరిషత్తు మహా సభలలో, శ్రీకృష్ణ తులాభారం నాటకాన్ని ప్రదర్శింప చేయగా, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, నార్ల వెంకటేశ్వరరావు వంటి ప్రముఖులు నాటకాన్ని కాంచి, బహుధా ప్రశంసించారు. తర్వాత కాలంలో దేవులపల్లి రామానుజరావు, కాళోజీ నారాయణరావు, పివి నరసింహారావు, స్థానం నరసింహారావు లాంటి మేధావుల ప్రశంసా పాత్రమైంది. స్థానిక దైవం లక్ష్మీ నరసింహ బ్రహ్మోత్సవాలలో, ప్రత్యేక ఓపెన్ థియేటర్ లో ప్రదర్శిత నాటకాలకు జనం టిక్కెట్టు కొని మరీ చూసేవారు. ఆ రోజుల్లోనే సొంత నాటక ప్రదర్శన శాల ఉండేది. రకరకాల సీనరీ పరదాలు, మేకప్ సామగ్రి, గదలు, కిరీటాలు, ఉయ్యాలలు, నిచ్చెనలు, ఫైర్ వర్క్స్, వగయిరా సకల హంగులతో అట్టహాసంగా ఉండేది. మొదటి తెరపై భారతమాత చిత్రపటం కలిగి ఉన్న ఈ సంస్థ ఆ రోజుల్లో పెద్ద సాహసమే చేసింది. ఎందుకంటే ఇది రాజ ద్రోహం కిందకు వచ్చేది. ఫైర్ వర్క్స్ లో యముని రాక, నారదుని మబ్బుల్లో ప్రయాణం, శిశుపాలుని శిరచ్ఛేదం, ప్రహ్లాదుని అగ్నిగుండంలో వేయడం, ద్రౌపదికి కృష్ణుడు చీరలు అందించడం, వంటి ఎన్నో అద్భుతాలను కశో జ్జల శివరామయ్య పర్యవేక్షణలో చూపారు. రెండవ తరం నటులు దశాబ్దకాలం ప్రదర్శన ఇవ్వగా, నాటి సీనియర్ నాయకులుదాదగారి కిషన్ రావు నిర్వహణలో, సంస్కృతాంధ్ర డిగ్రీ కళాశాలకు ప్రారంభ నిధుల సేకరణ గావించారు. గయోపాఖ్యానం నాటకం తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో రొట్టె విశ్వనాథశాస్త్రి, గుండయ్య శాస్త్రి, పెండ్యాల శంకర్, ఓజ్జల రామచంద్రం, నరసింహా చారి, గుండి హనుమాన్లు, భోగం పురుషోత్తం వంటి మేటి నటులతో ప్రదర్శించారు. మూడవ తరంలో పౌరాణిక నాటకాలతో పాటు వీరపాండ్య కట్ట బొమ్మన, వీర కాపయ, నాగమ నాయకుడు లాంటి చారిత్రక నాటకాలు పెక్కు సాంఘిక నాటకాలు ప్రదర్శనలను కొనసాగిస్తున్నారు. 1984లో జిల్లా కలెక్టర్ కె ఎస్ శర్మ, 1991 లో కలెక్టర్ బన్వర్ లాల్ ఆహ్వానం మేరకు, వారి సమక్షంలో కరీంనగర్ కళాభారతిలో ప్రదర్శనలిచ్చి బహుమతులు అందుకున్నారు. 1989 లో తెలుగు విశ్వ విద్యాలయం నిర్వహించిన, సాంప్రదాయ పద్య నాటక పోటీలలో సూర్యాపేటలో "కట్టబొమ్మన" ప్రదర్శించారు. 2016లో వరంగల్ లో, వేణుమాధవ్ ఆడిటోరియంలో... అనంతరం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో.. ప్రదర్శన ఇవ్వడం జరిగింది. నిధులు ప్రోగు చేసి సొంత సామగ్రిని సమకూర్చు కున్నారు. ప్రస్తుత నటులలో కొందరు వీడియో, చలన చిత్రాలలో అవకాశాలు పొందారు. విద్యావేత్త విశ్రాంత ప్రాచార్యులు డాక్టర్ సంగనభట్ల నరసయ్య, బహుముఖ ప్రజ్ఞాశాలి, నటులు కొరిడె నరహరిశర్మ, కాకెర్ల దత్తాత్రేయ, ఎస్ రామకృష్ణయ్య, మునిగాల కిషన్ తదితరులు చారిత్రక నటులుగా మిగుల గుర్తింపు పొందారు 1993 లో తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ పేర్వారం జగన్నాథం ద్వారా నిధులు పొంది, స్వర్ణోత్సవాలు జరిపి, గయోపాఖ్యానం నాటకం ప్రదర్శించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ దర్శకులు దివంగత బి.ఎస్. నారాయణ చేత కళాకారులకు సన్మానాలు చేయించారు. సావనీర్ విడుదల చేశారు. 1955లో ఈ సంస్థ కళాకారులకు ఆంధ్ర నాటక పరిషత్తు 1983లో ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ కాకర లక్ష్మీకాంత శాస్త్రికి, పెండ్యాల సీతారాములకు ఘనంగా సత్కారం చేశాయి. స్థానిక డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య నాటక రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా గ్రామీణ కళా జ్యోతి అవార్డు లభించింది. నలుగురు వృద్ధ కళాకారులకు గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ పథకాలను మంజూరు చేసింది. ఎనిమిదిన్నర దశాబ్దాలకు పైగా కళామతల్లికి సేవ చేస్తూ సాంప్రదాయక పద్య నాటకాలను బ్రతికిస్తున్న అపురూప అరుదైన నాట్యమండలి 2017 ఏప్రిల్ 2,3 తేదీలలో నాటి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.వీ. రమణాచారి, నాటి ప్రభుత్వ చీఫ్ విప్, గత రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ బీ. ఎస్.రాములు తదితర ప్రముఖులు హాజరు కాగా, 80 వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. ప్రస్తుతం నరహరి శర్మ ఆధ్వర్యంలో, నర్సయ్య పర్యవేక్షణలో, దత్తాత్రి నిర్వహణలో, రామకిష్టయ్య, చంద్రమౌళి, వెంకట రమణ, కిశోర్, మహేందర్, సురేశ్, బాలకృష్ణ, శేఖర్, నర్సింహమూర్తి, జన్మంచి నరసయ్య, వంశీ కృష్ణ, నరహరి, అమర్, అనిల్, శ్రీనివాస్, రాంకిషన్, సంజీవ్, రాజ గోపాల్ లకు తోడు కాకెరి అరుణ, సంగనభట్ల ప్రతిభ తదితరులు స్త్రీ పాత్రలను పోషిస్తూ, పౌరాణిక చారిత్రక నాటకాల ప్రదర్శనలను కొన సాగిస్తున్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లో ఉన్న సమస్యల గురించి తాసిల్దార్ కు వినతి

**యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్**



తొలి అడుగు చిన్నకోడూరు ఏప్రిల్ 15: ఆయన మాట్లాడుతూ మా చిన్న కోడూరు గ్రామంలో రెండు పడకల గదులు 6 బ్లాకులు 48 గదులు బిఆర్ఎస్ ప్రభుత్వం లో కేటాయించడం జరిగింది. కానీ అందులో కేవలం 15 కుటుంబాలు మాత్రమే నివాసం ఉంటున్నారు. కాని వాళ్లకు ఇచ్చేముందు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి సర్వే చేయకుండా ఎవరైతే బి ఆర్ ఎస్ నాయకులు అనుచరులు ఉన్నారో వారు చెప్పిన వారికి మాత్రమే కేటాయించడం జరిగింది. అందులో అర్హులు కాకుండా అనర్హులకు ఇవ్వడంతో అందులోనుండి ఇంకా 33 కుటుంబాలు యధావిధిగా సొంత నివాసానికి వచ్చి ఉంటున్నారు. ఇట్టి విషయంపై తగిన చర్యలు తీసుకోవాలంటూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఫిషర్ మాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేష్ మైనార్టీ సెల్ చిన్నకోడూరు మండల ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ సలీం మిట్టపల్లి మహేష్ కోటి భాస్కర్ మల్లేశం ఎల్లయ్య డబల్ బెడ్ రూమ్ నివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద పేషెంట్ కు అప్పన్న హస్తం

తొలి అడుగు ఏప్రిల్ 15 : ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బానోతు చందు నాయక్ కుమారుడు బానోతు రామ్ చరణ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో వారికి ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్ యాదవ్ అండగా నిలిచి తాత్కారికంగా 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని పంపిన కొలుముల దామోదర్ యాదవ్, అట్టి రూపాయలను కొత్తూరు ఫౌండేషన్ సభ్యుడు పులకొల్ల లింగమూర్తి ఆసుపత్రిలో బాధిత కుటుంబానికి అందజేశారు.




# నర్సన్నపేట పాఠశాలలో ఏఈ రాజేష్ రెడ్డీ ఆకస్మిక తనకి

తొలిఅడుగు, నర్సన్నపేట ఏప్రిల్ 15: మండల ఏఈ రాజేష్ రెడ్డి గారు పాఠశాలల అభివృద్ధి కోసం పలు గ్రామాలలో పర్యటన చేశారు.స్కూల్ బిల్డింగ్స్ గురించి మరియు కాంపౌండ్ వాల్ గురించి పర్యటించడం జరుగుతుంది.నేడు నరసన్నపేట,చేబర్తి, శివర్ వెంకటాపూర్ ,మర్కుక్,భావనందాపూర్ గ్రామాలలో సందర్శించడం జరిగింది. అభివృద్ధి పనుల కోసమై మండలంలోని పలు గ్రామాలను సందర్శిస్తున్న ఏఈ రాజేష్ రెడ్డీ, నేడు మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామానికి రావడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పూర్తి స్థాయి వివరాలను తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతు పాఠశాలకు త్వరలోనే ప్రహరీ గోడకు సంబంధించి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల్ ప్రెసిడెంట్ కనకయ్య గౌడ్, మరియు మండల్ ఉపాధ్యక్షుడు రాకేం యాదగిరి నరసన్నపేట గ్రామ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, స్కూల్ సిబ్బంది ప్రియాంక మేడం మరియు పలు గ్రామాల పార్టీ ప్రెసిడెంట్లు గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఆక్సిడెంట్ లో మరణించిన వారికి కుటుంబానికి ఆర్థిక సహాయం

తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం బూర్గంపహడ్ ఏప్రిల్ 15: పెద్ద రాయగూడెం విలేజ్ నడిపింటి సరిత %ఓ/శీ% వినోద్ కుమార్ 03/10/2024 న సారపాక బస్టాండ్ సెంటర్ లో బస్ ఆక్సిడెంట్ జరిగింది ఆ ఆక్సిడెంట్ లో సరితా మరనించారు. ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ 1000 కట్టివున్నారు దానికి సబాధించి బాంక్ వచ్చి మేనేజర్ గారిని కలవగా వారు క్లామ్ గురించి పూర్తి వివరాలు చెప్పి క్లామ్ రావడానికి మాకు సహకరించినారు ఈ రోజు 200000/– (ఇరవై లక్షల రూపాయలు) చెక్ ని ఎస్బిఐ మేనేజర్ %ని% ప్రద్యుమ్న ఫీల్డ్ ఆఫీసర్ %ఎష్ట% మురళీధరరావు మరియు బ్యాంక్ సిబ్బందుల చేతుల మీదుగా కుటుంబ సభ్యుల కి నడిపింటి వినోద్ కుమార్ కి చెక్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మేనేజర్ గారు మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది.



# బీజేపీ పార్టీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



తొలిఅడుగు సిద్దిపేట ఏప్రిల్ 15: భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ అన్న గారి జన్మదినం సందర్భంగా బిజెపి పార్టీ ఆఫీసులో కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.. ములుగు మండలంలో పార్టీ విస్తరణ పై, ములుగు మండలం లోపలగల గ్రామలలో ఉన్న సమస్యలపై చర్చించడం జరిగింది..లి లిబిజెపి జిల్లా నాయకులు పల్లె రమేష్ యాదవ్, ములుగు మండల ఉపాధ్యక్షులు పుల్లబోయిన బాబు ముదిరాజ్, ములుగు గ్రామ సీనియర్ నాయకులు గుర్రాల కరుణాకర్ ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# బూర్గుల అంగన్వాడి స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే..

**– పోషణ మహోత్సవ కార్యక్రమం.**



తొలి అడుగు షాద్ నగర్ ఏప్రిల్ 15 : ఫరూఖ్ నగర్ మండలం పరిధిలో బూర్గుల గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ సంధ్య రాణి ఆదేశాల మేరకు మంగళవారం బూర్గుల అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు పిల్లల పోషణం గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం సూపర్వైజర్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ అంగన్వాడి కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఆకుకూరలు కూరగాయలు తింటే రక్తహీనతనం నిర్వారించవచ్చునని అన్నారు.పోషణ మాసం ప్రాముఖ్యతను తెలియజేశారు.ఆరు నెలలు నిన్న పిల్లలకు అన్నప్రాసన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు మహిళలకు చిరుధాన్యల వల్ల అందే పోషక విలువలను తెలియజేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క మహిళలు రాగులు, సజ్జలు, కొర్రలు, మొదలగు త్రుణ ధాన్యాలలో ఐరన్ పిండిపదార్థాలు అధికంగా లభిస్తాయని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శ్రీలత సుజాత, ఏఎన్ఎం హసీనా ఆశ వర్కర్ సునీతా గర్భిణీలు బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి లో జరిగే %దీ=హా% రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయండి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**– హామీలు నెరవేర్చే వరకు పోరాటం కొనసాగుతుంది**
**– ఎన్ని కేసులు పెట్టినా సిద్ధం**
**– బహిరంగ సభతో కాంగ్రెస్‌కు ప్రజల నుండి గట్టి గుణపాఠం చెప్పాలి**



తొలి అడుగు, హుజూరాబాద్ 15 : ఈ రోజు హుజురాబాద్ పట్టణం లో ఎమ్మెల్యే క్యాంపు ఆఫిస్ లో హుజురాబాద్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గారు మాట్లాడుతూ

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27న నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం హుజూరాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. “ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారు. అయితే అన్ని నియోజకవర్గాల కంటే హుజూరాబాద్ నుంచే అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని, ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఈ సభ ద్వారా చాటిపెట్టాలి,” అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను నమ్మించి ప్రజలను మోసం చేసిందని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామన్నారు. కానీ 16 నెలలు గడిచినా ఒక్క హామీ పూర్తిగా అమలవలేదు. “ప్రభుత్వ హామీలను నెరవేర్చే వరకు పోరాడుతాను, ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగలను,” అని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. రైతులకు న్యాయం జరగట్లేదని, రైతుబంధు, రుణమాఫీ, రైతు బీమా, 24 గంటల కరెంట్ వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం చేస్తోందన్నారు. “కేసీఆర్ గారు కంటికి రెప్పలా కాపాడిన రైతులను ఈ ప్రభుత్వం విస్మరించింది,” అని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబతారని, మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారం చేజిక్కించుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ తదితర నేతలు పాల్గొన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభ విజయవంతానికి కృషి చేయాలని నడుపుతున్నారు.

# డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు గౌరవ డాక్టరేట్ ఎంపిక..

తొలి అడుగు షాద్ నగర్ ఏప్రిల్ 15: రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు గౌరవ డాక్టరేట్‌కు ఎంపికయ్యారు. జర్నలిజం, సామాజిక సేవ, మానవతా దృక్పథం, యువత అభివృద్ధి రంగాల్లో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనకు ఈ గౌరవం లభించింది.ఈ అవార్డును ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారి తరఫున, ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ అందజేస్తోంది. అకాడమీ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా, నాంపల్లి తెలుగు యూనివర్సిటీ వేదికగా ఏప్రిల్ 17, 2025 (గురువారం)న ఈ గౌరవ డాక్టరేట్ అందజేయనున్నారు. వెంకన్న బాబు జర్నలిజం రంగంలో సుదీర్ఘ అనుభవంతో పాటు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, వినియోగదారుల హక్కుల సంస్థ, మానవహక్కుల సంఘం, లయన్స్ క్లబ్ వంటి అనేక స్వచ్ఛంద సంస్థల ద్వారా సమాజానికి సేవలందిస్తున్నారు. ముఖ్యంగా వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాల్లో, పేదలకు ఆరోగ్య సేవలందించడంలో ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకన్న బాబు స్పందిస్తూ... ఈ గౌరవం నాకు ఆనందం కలిగిస్తోంది. ఇది నా బాధ్యతను మరింత పెంచింది. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో నా వంతు కృషిని మరింతగా కొనసాగిస్తాను” అని తెలిపారు.



**– సేవా కార్యక్రమాల పట్ల విశేష కృషికి గుర్తింపు..**

# నీటి దానం మహాదానం.

**– ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభం..**
**– చలివేంద్రని ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి..**



తొలి అడుగు షాద్ నగర్ ఏప్రిల్ 15: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి సంతాపూర్ గ్రామంలో చలివేంద్రంను ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కరెడ్ల నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో వడదెబ్బతో ఎంతోమంది చనిపోతుంటారు. వీలైనంతవరకు నీరు తాగుతూనే ఉండాలని వేసవి తాపానికి గురికాకుండా వీలైనంతగా ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని కోరడం జరిగింది. పాద చారులు, వాహనం దారులు పై వెళుతుంటే సరి అయిన నీరు దొరకక ఇబ్బందులు పడుతుంటారని ఇందుగ్గాను నా వంతు సహాయంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.. ఇలాంటి సేవా కార్యక్రమాలను మున్ముందు ఎన్నో సంతపూర్ గ్రామస్తులు నరేందర్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమ్రేష్ అంజయ్య, వెంకటేష్, వేణుగోపాల్ రెడ్డి రాజు, భద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి..

**– సిడిపిఒ షబానా బేగం..**



తొలి అడుగు షాద్ నగర్ ఏప్రిల్ 15: పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ సిడిపిఒ షబానా బేగం అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా లింగారెడ్డిగూడ గ్రామంలో గల అంగన్‌వాడీ 2 కేంద్రం లో టీచర్ అమృత ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బరువు తక్కువగా ఉన్న చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జయలక్ష్మి గ్రామ పంచాయతీ కార్యదర్శి అర్జున్ కుమార్, ఆశ కార్యకర్తలు సరళ, మహిళా సంఘం అధ్యక్షురాలు మాధవి, మంగమ్మ, మహిళా సంఘం సభ్యులు అంగన్వాడి ఆయా కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పరిపాటి రవీందర్ రెడ్డి ని పరామర్శించిన - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



తొలి అడుగు హుజురాబాద్ ఏప్రిల్ 15: ఇటీవల అమెరికాలో జరిగిన విషాద ఘటనలో %దీ=హా% పార్టీ సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి గారి కుమార్తె హర్షిత గారి అకాల మరణ వార్త హృదయాన్ని కలచివేసింది. ఈ రోజు వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో పరిపాటి రవీందర్ రెడ్డి ని వ్యక్తిగతంగా కలిసి పరామర్శించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి , ఈ కఠిన సమయంలో ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు పరిపాటి రవీందర్ రెడ్డి గారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ%ౌ%హర్షిత ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

# జమ్మికుంట మునిసిపల్ కమీషనర్ పై బీజేపీ నాయకుల ఆగ్రహం

- తుతు మంత్రంగా డా.బి.ఆర్ అంబెద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన మునిసిపల్ కమీషనర్
- బీజేపీ నాయకులపై మునిసిపల్ కమీషనర్ అయాజ్ ఇష్టానుసారం పదజాలం
- రెండు రోజుల్లో భహిరంగ క్షేమపాన చెప్పాలని డిమాండ్



తొలిఅడుగు, హుజూరాబాద్ ఏప్రిల్ 15: జమ్మికుంట మున్సిపాలిటీ కమిషనర్ ఆయాజ్ నిన్న అంబేద్కర్ గారి జయంతి వేడుకలను తూతూ మంత్రంగా నిర్వహించి, అరగంటలో ముగించడం, అక్కడికి బిజెపి పార్టీ నాయకులు రాగానే ప్రోగ్రాం ముగిసింది అని మున్సిపల్ కమిషనర్ వెళ్తుంటే, బిజెపి నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, ఆకుల రాజేందర్ గారు ప్రశ్నించగా కమిషనర్ ఆయాజ్ గారు మీరు మమ్మల్ని రిక్వెస్ట్ చేసుకోవాలి బై, ఏ ఉకో అంటూ అవమానపరిచే విధంగా మాట్లాడటాన్ని మేము అవమానకరంగా భావిస్తున్నాము అని మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్ అన్నారు, దళిత నాయకులు అంటే మీకు ఎందుకు ఇంత చిన్నచూపు అని, ఇప్పటికైనా మీరు మాట్లాడినా మాటలు రెండు రోజుల్లో వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల కరీంనగర్ కలెక్టర్ గారికి, జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు, ఆయన అధికార పార్టీకి ఒక విధంగా ఇతర పార్టీలను మరోరకంగా చూడటం మానుకోవాలని, మున్సిపల్ ఆఫీస్ లో మొన్న మీరు రెండు మేకలు కోసి విందు ఏర్పాటు చేయడం ఏంటని, ఆ నిధులు ఎక్కడినుంచి ఖర్చు పెట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, పల్లెపు రవి, కైలాసకొటి గణేష్, ఇటుకాల స్వరూప, బల్లుకూరి రాజేష్, రాచపల్లి ప్రశాంత్, కొమ్ము అశోక్, శ్రీవర్ధి ప్రవీణ్, ముకుందా సుధాకర్, కురిమిండ్ల అశోక్, కొండపర్తి ప్రవీణ్, పొనగంటి రవి, కనుమల్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చేపల వాసన రాకుండా ఎలా వంట చేయాలి?



తొలిఅడుగు, ఇంట్లో చేపల వంట చేసినప్పుడు ఆ వాసన ఇంటి అంతటా వ్యాపిస్తే ఇబ్బందిగా ఉంటుంది. దీనిని తొలగించడం కోసం కొన్ని చిట్కాలను అనుసరించడం వల్ల ఎంతో సహాయపడుతుంది. చేపల వాసనను తగ్గించడానికి అవసరమైన చిట్కాల గురించి ఇప్పుడు మనం వివరంగా తెలుసుకుందాం. ఇంట్లో చేపలు వండితే వంటగదిలోనే కాదు.. కొన్నిసార్లు ఇంటి మొత్తం వాసనతో నిండి ఇబ్బందికరంగా మారుతుంది. చేపల వంటలు ఇష్టపడే వాళ్లకే కొన్నిసార్లు ఆ వాసన అసహ్యంగా అనిపించవచ్చు. ఇది వంట సమయంలో గాలి ప్రసారం సరిగ్గా లేకపోతే, ఫ్రిజ్‌లో చేపలు నిల్వ చేసే తీరు సరిగ్గా లేకపోతే లేదా వంట తర్వాత సరైన శుభ్రత లేకపోతే వాసన మరింతగా వ్యాపిస్తుంది. ముఖ్యంగా వంట ముందు, తర్వాత తీసుకునే కొన్ని చిన్న జాగ్రత్తలు ఈ సమస్యను దూరం చేయడంలో ఎంతో ఉపయోగపడుతాయి.

చేపల వంట మొదలయ్యే ముందు గాలి తేరుగా ప్రవహించేలా కిటికీలు తెరవడం, ఎగ్జాస్ట్ ఫ్యాన్ ఆన్ చేయడం లాంటి మార్గాలు వాసనను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే వంట సమయంలో అల్లం, వెల్లుల్లి, పుదీనా వంటి దినుసులను ఎక్కువగా వాడటం వలన వాసన తగ్గుతుంది. వంట తర్వాత కూడా కొన్ని చిట్కాలు పాటిస్తే మిగిలిపోయిన దుర్వాసనను తొలగించవచ్చు. ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో దాల్చిన చెక్క ముక్కలు, లవంగాలు వేసి మరిగించాలి. ఈ మిశ్రమం వాసనను తగ్గించడమే కాకుండా ఇంటి అంతటా తీపి వాసనను వెదజల్లుతుంది. అలాగే ఒక కప్పు నీటిలో ఒక చెంచా తెల్ల వెనిగర్ వేసి స్టవ్ మీద తక్కువ మంటలో మరిగించాలి. దీని వాసన కూడా చేపల దుర్వాసనను కప్పిపుచ్చుతుంది. చేపల వంట తర్వాత వాష్ బేసిన్‌లో మిగిలే వాసన కూడా ఇబ్బందికరంగా ఉంటుంది. దీనిని తగ్గించేందుకు ముందుగా కొంత బేకింగ్ సోడా పోసి.. తర్వాత వెచ్చటి వెనిగర్ నీటిని పోస్తే శుభ్రతతో పాటు వాసన కూడా పోతుంది. అలాగే వాసన ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో కొద్దిగా బేకింగ్ సోడా చల్లితే, అది ఆ వాసనను త్వరగా గ్రహించి అక్కడి వాతావరణాన్ని శుభ్రంగా ఉంచుతుంది. చేపలు శుభ్రం చేసిన తర్వాత సింక్‌లో నిమ్మకాయ ముక్కను రుద్దడం వల్ల కూడా వాసనను తొలగించవచ్చు. అలాగే నిమ్మకాయ లేదా నారింజ తొక్కలను పొడిగా చేసి చూర్ణం చేసి వంటగదిలో చల్లితే మంచి సుగంధ వాతావరణం కలుగుతుంది. చేపలను ఫ్రిజ్‌లో ఉంచేటప్పుడు వాటిని అరటి ఆకులో చుట్టి పెట్టడం వల్ల దుర్వాసన వ్యాపించకుండా ఉంటుంది. వంట పూర్తయ్యాక వాడిన గిన్నెలను వెంటనే కడగడం, శుభ్రంగా ఉంచడం, చేపలు శుభ్రం చేసిన నీటిని ఆలస్యం లేకుండా పారేయడం కూడా అవసరం. వంట తర్వాత చెత్తను కూడా వెంటనే బయటకు పారేయాలి. ఇవన్నీ పాటించడం వల్ల వాసన వ్యాపించకుండా.. ఇంటి వాతావరణాన్ని శుభ్రంగా ఉంచుకోవచ్చు.

# జుట్టుకు పెరుగు రాస్తున్నారా.. ఈ డేంజర్ గురించి తెలుసుకోవాల్సిందే..



తొలిఅడుగు, జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి చాలా మంది ఇంటి నివారణలలో పెరుగును చేర్చుకుంటారు. ఎందుకంటే పెరుగులో పుష్కలంగా ప్రోటీన్ మరియు అనేక పోషకాలు ఉంటాయి, ఇవి జుట్టును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. చాలా మంది పెరుగుతో హెయిర్ మాస్క్ తయారు చేసుకుని జుట్టుకు పూసుకుంటారు. నిజానికి, పెరుగులో జుట్టును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే అనేక పోషకాలు ఉన్నాయి. పెరుగు, భారతీయ వంటశాలలో సాధారణంగా ఉపయోగించే ఆహార పదార్థం మాత్రమే కాదు, జుట్టు సంరక్షణలో కూడా అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. అయితే, దీనిని జుట్టుకు ఉపయోగించడం వల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. పెరుగు సహజ కండీషనర్‌గా పనిచేస్తుంది. ఇది పొడి గజ్జిగా ఉన్న జుట్టును తేమగా మార్చి, మృదువుగా నిగారించేలా చేస్తుంది. పెరుగులోని యాంటీ-ఫంగల్ గుణాలు చుండ్రు తలలో ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి, తలలో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్వహిస్తాయి. పెరుగులో ప్రోటీన్లు విటమిన్ బీ5, డి వంటి పోషకాలు జుట్టు కుదుళ్లను బలపరిచి, జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. పెరుగులోని పోషకాలు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తాయి తలలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. క్రమం తప్పకుండా పెరుగును ఉపయోగించడం వల్ల జుట్టు మృదువుగా, మెరిసేలా సిల్కీగా మారుతుంది. కొందరికి పెరుగు వల్ల తలలో చికాకు లేదా అలెర్జీలు రావచ్చు. అందుకే మొదటిసారి ఉపయోగించే ముందు ప్యాచ్ టెస్ట్ చేయడం మంచిది. పెరుగును అతిగా ఉపయోగిస్తే జుట్టు జిడ్డుగా లేదా బరువుగా మారవచ్చు, ముఖ్యంగా జిడ్డు జుట్టు ఉన్నవారికి. జిడ్డు జుట్టు ఉన్నవారికి పెరుగు జుట్టును మరింత జిడ్డుగా చేయవచ్చు, ఇది సమస్యగా మారవచ్చు. పెరుగును జుట్టు నుండి సరిగ్గా కడగకపోతే, అది పుల్లని వాసనను వదిలివేయవచ్చు. పెరుగు మాస్క్‌లను సిద్ధం చేయడం వాటిని జుట్టుకు రాయడం సమయం శ్రమ తీసుకునే పని. మాస్క్ తయారీ: పెరుగును తేనె, నిమ్మరసం, గుడ్డు లేదా ఆలివ్ ఆయిల్‌తో కలిపి మాస్క్‌గా తయారు చేయవచ్చు. ఈ కలయికలు జుట్టుకు అదనపు పోషణను అందిస్తాయి. జుట్టు తలకు సమానంగా పెరుగు మాస్క్‌ను రాసి, 20-30 నిమిషాలు ఉంచి, తర్వాత చల్లని నీటితో కడగాలి. పెరుగును జుట్టు నుండి పూర్తిగా కడిగేయాలి, లేకపోతే అది జిడ్డుగా మారవచ్చు. అలాగే, మొదటిసారి చిన్న మొత్తంలో పరీక్షించి, అలెర్జీలు లేనట్లు నిర్ధారించుకోండి.

# ఈ చిట్కాలతో బాడీ పెయిన్స్‌కు గుడ్‌బై



తొలిఅడుగు, : శరీరంలో యూరిక్ ఆసిడ్ అనేది ఒక సహజమైన వ్యర్థ పదార్థం, ఇది ఆహారంలోని ప్యూరిన్లు జీర్ణమైనప్పుడు ఉత్పత్తి అవుతుంది. సాధారణంగా, మూత్రపిండాలు ఈ యూరిక్ ఆసిడ్‌ను ఫిల్టర్ చేసి మూత్రం ద్వారా శరీరం నుండి తొలగిస్తాయి. అయితే, కొన్ని కారణాల వల్ల ఈ ప్రక్రియ సరిగా జరగకపోతే లేదా శరీరం అధికంగా యూరిక్ ఆసిడ్‌ను ఉత్పత్తి చేస్తే, అది రక్తంలో పేరుకుపోతుంది. ఈ పరిస్థితి హైపర్‌యూరిసీమియా అని పిలుస్తారు. ఇది గౌట్ అనే రకమైన ఆర్థరైటిస్‌కు దారితీస్తుంది. యూరిక్ ఆసిడ్ స్థాయిలు పెరిగినప్పుడు, శరీరంలో కొన్ని భాగాలలో నొప్పి స్పష్టంగా కనిపిస్తుంది. ఈ నొప్పి ముఖ్యంగా కీళ్లలో, ప్రత్యేకించి పాదాల పెద్ద వేలు, మడమలు, మోకాళ్లు, మణికట్టు, చేతి వేళ్లలో సంభవిస్తుంది. ఈ నొప్పి తరచూ రాత్రి సమయంలో తీవ్రమవుతుంది, ఇది నిద్రకు భంగం కలిగించవచ్చు. కొన్నిసార్లు కీళ్లలో వాపు, ఎరుపు, వేడి కూడా కనిపిస్తాయి. ఈ లక్షణాలు గౌట్ స్పష్టమైన సంకేతాలుగా ఉంటాయి, ఇవి యూరిక్ ఆసిడ్ స్ఫటికాలు కీళ్లలో జమ అవడం వల్ల ఏర్పడతాయి. అంతేకాకుండా, యూరిక్ ఆసిడ్ స్థాయిలు చాలా ఎక్కువగా ఉంటే, మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడే ప్రమాదం కూడా పెరుగుతుంది, ఇది మరింత తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

యూరిక్ ఆసిడ్ పెరగడానికి అనేక కారణాలు ఉండవచ్చు. అధిక ప్యూరిన్ కలిగిన ఆహారాలు, లాంటి చేపలు, ఆల్కహాల్, సీఫుడ్, కొన్ని రకాల మాంసాలు తినడం ఒక ప్రధాన కారణం. అలాగే, ఊబకాయం, అధిక రక్తపోటు, మధుమేహం, లేదా మూత్రపిండాల సమస్యలు కూడా ఈ సమస్యను పెంచవచ్చు. కొన్నిసార్లు జన్యుపరమైన కారణాల వల్ల కూడా యూరిక్ ఆసిడ్ స్థాయిలు అధికంగా ఉండవచ్చు. ఒత్తిడి అనారోగ్యకరమైన జీవనశైలి కూడా ఈ సమస్యకు దోహదపడతాయి. యూరిక్ ఆసిడ్‌ను తగ్గించడానికి సహజమైన మార్గాలు అనేకం ఉన్నాయి, ఇవి జీవనశైలిలో మార్పులు ఆహారంలో శ్రద్ధతో సాధ్యమవుతాయి. రోజూ పుష్కలంగా నీరు తాగడం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను మూత్రం ద్వారా తొలగించడంలో సహాయపడుతుంది. నీటితో పాటు, హైడ్రేషన్‌ను పెంచే పండ్లు లాంటి చెర్రీలు, నిమ్మకాయలు, బెర్రీలను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. చెర్రీలు ముఖ్యంగా యూరిక్ ఆసిడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆహారంలో తక్కువ ప్యూరిన్ కలిగిన ఆహారాలను ఎంచుకోవడం కూడా చాలా అవసరం. కూరగాయలు, ఆకు కూరలు (పాలకూర మినహా), తృణధాన్యాలు, తక్కువ కొవ్వు కలిగిన పాల ఉత్పత్తులు యూరిక్ ఆసిడ్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. దీనికి విరుద్ధంగా, ఎర్ర మాంసం, షెల్‌ఫిష్, ఆల్కహాల్‌ను పూర్తిగా లేదా వీలైనంత తక్కువగా తీసుకోవాలి. ఆల్కహాల్, ముఖ్యంగా బీర్, యూరిక్ ఆసిడ్ స్థాయిలను గణనీయంగా పెంచుతుంది, కాబట్టి దీనిని నివారించడం ఉత్తమం. వ్యాయామం కూడా యూరిక్ ఆసిడ్‌ను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రోజూ కనీసం 30 నిమిషాల పాటు నడక, ఈత, లేదా యోగా వంటి తేలికపాటి వ్యాయామాలు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరిచి, ఊబకాయాన్ని తగ్గించి, యూరిక్ ఆసిడ్ స్థాయిలను సమతుల్యంగా ఉంచుతాయి. అయితే, అతిగా వ్యాయామం చేయడం మానుకోవాలి, ఎందుకంటే ఇది శరీరంలో ఒత్తిడిని పెంచి, యూరిక్ ఆసిడ్ ఉత్పత్తిని ప్రేరేపించవచ్చు. ఇంటి చిట్కాలలో ఆపిల్ సైడర్ వెనిగర్ ఒక ప్రసిద్ధ ఔషధంగా పరిగణించబడుతుంది. ఒక గ్లాసు నీటిలో ఒక టీస్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి రోజుకు రెండు సార్లు తాగడం వల్ల శరీరంలో ఆల్కలైన్ స్థాయిలు సమతుల్యమవుతాయి, ఇది యూరిక్ ఆసిడ్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే, నిమ్మరసం కలిపిన వెచ్చని నీరు ఉదయం తాగడం వల్ల శరీరంలో టాక్సిన్స్ తొలగిపోతాయి యూరిక్ ఆసిడ్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. యూరిక్ ఆసిడ్ సమస్యను నిర్లక్ష్యం చేయడం వల్ల దీర్ఘకాలంలో గుండె జబ్బులు, మధుమేహం, మూత్రపిండాల వైఫల్యం వంటి తీవ్రమైన సమస్యలు రావచ్చు. అందుకే, ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించి, రక్త పరీక్షల ద్వారా యూరిక్ ఆసిడ్ స్థాయిలను తనిఖీ చేయించుకోవడం మంచిది. సమతుల్య ఆహారం, తగినంత నీరు, క్రమం తప్పని వ్యాయామంతో పాటు, ఒత్తిడిని నియంత్రించడం ద్వారా యూరిక్ ఆసిడ్ సమస్యను సహజంగా నియంత్రించవచ్చు. ఈ చిన్న మార్పులు శరీర ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, జీవన నాణ్యతను కూడా మెరుగుపరుస్తాయి.

# మళ్లీ మంటలు పుట్టించేస్తున్న తమన్నా



తొలిఅడుగు, : ఒకప్పుడు ఐటెం సాంగ్స్ అంటే అందుకోసమే కొందరు భామలుండేవారు. వాళ్లే ఆ పాటలు చేసేవారు. కానీ గత దశాబ్ద కాలంలో అంతా మారిపోయింది. స్టార్ హీరోయిన్లే ఐటెం సాంగ్స్‌లో అదరగొట్టేస్తున్నారు. ఆ పాటలను హీరోయిన్లు తక్కువగా చూసే రోజులు ఎప్పుడో పోయాయి. టాలీవుడ్లో అగ్ర కథానాయికలుగా వెలుగొందిన అనుష్క, కాజల్ అగర్వాల్, తమన్నా భాటియా, శ్రుతి హాసన్.. ఇలా అందరూ ఐటెం సాంగ్స్‌లో మెరిసిన వాళ్లే. ప్రస్తుతం ఈ పాటలకు బాగా పేరుపడ్డ కథానాయిక అంటే తమన్నా అనే చెప్పాలి. ఆల్రెడీ దక్షిణాదిన చెప్పుకోదగ్గ సంఖ్యలో ఐటెం సాంగ్స్ చేసిన మిల్కీ బ్యూటీ.. ఈ మధ్య హిందీ చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్‌తో అక్కడి జనాలను ఒక ఊపు ఊపేస్తోంది. గత ఏడాది వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ స్త్రీ-2లో తమన్నా పాట ఎంత హైలైట్ అయిందో తెలిసిందే. అందులో తమన్నా డ్యాన్స్ మూమెంట్స్, తన అందచందాలు కుర్రకారును ఊపేశాయి. ఇప్పుడు మరో ఐటెం సాంగ్‌తో రచ్చ షురూ చేసింది తమన్నా. అజయ్ దేవగణ్ హీరోగా నటించిన రైడ్-2 కోసం తమన్నా ఒక ఐటెం సాంగ్ చేసింది. ఇటీవలే ట్రైలర్‌తో క్లాస్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన చిత్ర బృందం.. తాజాగా ఐటెం సాంగ్‌తో మాస్‌కు, యూత్‌కు వల వేసింది. ఇప్పటిదాకా తమన్నా చేసిన అన్ని ఐటెం సాంగ్స్ కంటే ఇది హాట్ హాట్‌గా ఉండడం.. కుర్రాళ్లను బాగా కవ్వించేలా తమన్నా లుక్స్, స్టెప్స్ ఉండడంతో సోషల్ మీడియాలో ఈ పాట ట్రెండింగ్‌లో ఉంది. తమన్నా షార్ట్ వీడియోలు కట్ చేసి కుర్రాళ్లు వైరల్ చేస్తున్నారు. స్త్రీ-2 తరహాలోనే రైడ్-2కు కూడా తమన్నా పాట హైలైట్ అయి ప్రేక్షకులను థియేటర్లకు రప్పించేలా ఉంది.

# మళ్లీ టాలీవుడ్‌కు రాధికా ఆప్టే

తొలిఅడుగు, : బాలీవుడ్లో విలక్షణ పాత్రలతో మంచి గుర్తింపు సంపాదించి.. దక్షిణాదిన కూడా కొన్ని సినిమాల్లో నటించింది రాధికా ఆప్టే.. ‘ధోని’, ‘కబాలి’ చిత్రాల్లో నటించిన రాధికా.. తెలుగులో నందమూరి బాలకృష్ణ సరసన ‘లయన్’, ‘లెజెండ్’ చిత్రాలు చేసిన సంగతి తెలిసిందే. ఐతే ‘లెజెండ్’ తర్వాత రాధిక మళ్లీ తెలుగులో కనిపించలేదు. ఈ సంగతి పక్కన పెడితే తాను దక్షిణాదిన నటించిన ఓ చిత్రం షూట్ సందర్భంగా హీరో తనతో అనుచితంగా ప్రవర్తించడం గురించి రాధికా ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఆ మధ్య చర్చనీయాంశంగా మారాయి. ఆ హీరో ఎవరనే విషయంలో డిస్కషన్లు బాగానే జరిగాయి. ఆ చేదు అనుభవం వల్లేనేమో మళ్లీ సౌత్ సినిమాల్లో రాధికా నటించనే లేదు. ఆమెకూ ఇక్కడి వాళ్లు ఛాన్సులివ్వలేదు. ఐతే చాలా గ్యాప్ తర్వాత రాధికా ఓ తెలుగు చిత్రంలో నటించబోతున్నట్లు సమాచారం. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి నటించనున్న చిత్రంలో రాధికా కీలక పాత్ర చేయబోతోందట. ఇది పాన్ ఇండియా మూవీనే అయినప్పటికీ.. బేసిగ్గా తెలుగు చిత్రమే. ఇందులో ఇప్పటికే టబు ఓ ముఖ్య పాత్ర చేస్తోంది. ఐతే ఆమెది సేతుపతికి జోడీగా ఉండే పాత్ర కాదట. రాధికాకే ఆ ఛాన్స్ ఇచ్చాడట పూరి. సేతుపతి, టబు, రాధికా లాంటి కాస్టింగ్ అంటే ఈ సినిమా పట్ల ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి ఏర్పడుతుందనడంలో సందేహం లేదు.



# ‘ఎఐ’తో కమల్ 237వ సినిమా



తొలిఅడుగు, : సినిమా జయాప జయాలతో పనిలేకుండా కథలో వైవిధ్యం ఉంటే ఓకే చెప్పే నటుడు కమల్‌హాసన్. ఇటీవల ‘విక్రమ్’ చిత్రంతో బ్లాక్‌బస్టర్ హిట్‌ను ఆయన అందుకున్నారు. నిర్మాతగా ‘అమరన్’ చిత్రంతో మరో ఘన విజయాన్ని పొందారు. ప్రస్తుతం మణిరత్నం దర్శకత్వంలో ‘థక్‌లైఫ్’ చేశారు. నటుడు శింబు ముఖ్యపాత్రను పోషించిన ఈ చిత్రంలో త్రిష కథానాయిక. ప్రస్తుతం ఈ చిత్రం నిర్మాణాంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ సినిమా జూన్ 5న విడుదల కానుంది. నాయకన్ (నాయకుడు) తర్వాత మణిరత్నం- కమల్‌హాసన్ కాంబోలో రూపొందుతున్న ఈ చిత్రంపై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. కమల్‌హాసన్ తన 237వ చిత్రానికి కూడా సిద్ధమవుతున్నారు. ప్రముఖ ఫైట్‌మాస్టర్లు అన్ అన్బరివ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. ఇది పూర్తిగా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని సమాచారం. ఈ సినిమా కోసం అమెరికా వెళ్లి అక్కడ ఎఐ టెక్నాలజీ నేర్చుకుని వచ్చారు. ఇప్పటికే పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. తన రాజ్‌కమల్ ఫిలిం ఇంటర్నేషనల్ పతాకంపై నిర్మిస్తున్నారు. ఈనెలఖరు నుంచి ఈ సినిమా షూటింగ్ కూడా ప్రారంభం కానుంది. ఈ సినిమా తర్వాత లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో మరో సినిమాలో కమల్ నటించబోతున్నారు.

# రెమ్యూనరేషన్ తేడాలపై సమంత వాయిస్

తొలిఅడుగు, : సినీ రంగంలో హీరోలకు భారీగా పారితోషకాలు ఇస్తారు. కానీ హీరోయిన్ల విషయంలో మాత్రం చాలా వ్యత్యాసం ఉంటుందన్నది ఓపెన్ సీక్రెట్. ఈ విషయంలో హీరోయిన్లు అసంతృప్తి వ్యక్తం చేసినా పట్టించుకోరు. ఐతే ఓ ఇంటర్వ్యూలో ఆమిర్ ఖాన్ ఈ విషయమై ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. హీరో, హీరోయిన్ అని తేడా ఏమీ లేదని.. ఎవరు ఎక్కువగా థియేటర్లకు జనాలను పుల్ చేస్తారో వాళ్లకు ఎక్కువ పారితోషకం దక్కుతుందని.. సింపుల్ అని తేల్చేశాడాయన. కానీ హీరోయిన్లు ఈ వాదనతో ఏకీభవించరు. టాలీవుడ్ సీనియర్ హీరోయిన్ సమంత సైతం తాజాగా పారితోషకాల్లో తేడాలపై వాయిస్ వినిపించింది. ఇరువురూ ఒకేలా కష్టపడుతున్నపుడు రెమ్యూనరేషన్లలో ఈ తేడాలేంటని ఆమె ప్రశ్నించింది. తన ప్రొడక్షన్లో తెరకెక్కుతున్న ‘మా ఇంటి బంగారం’ సినిమాలో ఆడ, మగ అని తేడా లేకుండా అందరికీ ఒకేలా పారితోషకం ఇస్తున్నట్లుగా నందిని రెడ్డి చెప్పిన విషయాన్ని ఆమె ధ్రువీకరించింది. “ఇప్పటికి నేను ఎన్నో సినిమాల్లో నటించాను. నటీనటులిద్దరూ ఒకేలా కష్టపడతారు. కానీ వారికి ఇచ్చే రెమ్యూనరేషన్లలో మాత్రం తేడా ఉంటుంది. సమానమైన డిమాండ్ ఉన్న పాత్రలు చేసినప్పటికీ పారితోషకం విషయంలో తేడా స్పష్టంగా కనిపిస్తుంది. ఇండస్ట్రీలో నన్ను ఇబ్బంది పెట్టే విషయాల్లో ఇదొకటి. అందుకే నేను దీన్ని రిపీట్ చేయకూడదని అనుకుంటున్నా. మార్పు కోసం ప్రయత్నిస్తున్నా. గతాన్ని నేను మార్చలేను. మార్పు నాతోనే మొదలు కావాలని నా సంస్థలో ఈ తేడాలు లేకుండా చూసుకుంటున్నా. అలాగని పురుషులు, మహిళలకు సమానంగా పారితోషకాలు ఇవ్వాలని నేను పోరాడుతున్నట్లు కాదు. కష్టాన్ని చూసి రెమ్యూనరేషన్ ఇవ్వాలని కోరుకుంటున్నా.

